క్లుప్తంగా

వల్లూరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



టంగుటూరు: నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ పూజ, గోత్రనామార్చన చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వల్లూరమ్మ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలె శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి రమేష్, ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు, ఉప ప్రధాన అర్చకులు ఉమాశంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

చితాగ్ని పుస్తకావిష్కరణ

కందుకూరు: బౌద్ధ తాత్విక రచయిత బొర్రా గోవర్ధన్ రచించిన చితాగ్ని పుస్తకాన్ని జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బుద్ధ అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సామాజిక న్యాయ ఆలోచనలతో గోవర్ధన్ రచించిన 110వ పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, తాత్విక అంశాలపై నిర్మోహమాటంగా రచయిత తన ఆలోచనలు వ్యక్త పరిచారని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ధమ్మ చక్ర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉపాసక గాండ్ల హరిప్రసాద్‌బోధి, శింగరాయకొండ బుద్ధ విహార అధ్యక్షుడు అల్లు వెంకటేశ్వర్లు, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిశోర్, కందగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.80 వేలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ.80,344 ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈఓ జి.రమణారెడ్డి సోమవారం తెలిపారు. స్వామి దర్శనం టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.36,390, లడ్డుప్రసాదాల అమ్మకం ద్వారా రూ.17,090, ఆలయంవద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదానం పథకం నిర్వహణకు విరాళాలుగా రూ.21,348, ఇతర విరాళాలద్వారా రూ.5,516 ఆదాయం వచ్చినట్లు ఈఓ, చైర్మన్‌లు తెలిపారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు



తీవ్ర గాయాలతో హరికృష్ణ

వలేటివారిపాలెం: మండలంలోని చుండి అయ్యవారిపల్లి మధ్యలో నక్కదిన్న కాలువ దగ్గర బైక్ అదుపు తప్పి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం పామూరు మండలం బోడవాడ గ్రామానికి చెందిన పోతినేని హరికృష్ణ తన పని నిమిత్తం కందుకూరు వెళ్లి తిరుగు ప్రయాణంలో నక్కదిన్నె కాలువ వద్ద బైక్ అదుపు తప్పి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయని ఎస్సై మహేంద్ర నాయక్ తెలిపారు. 108 వాహనంలో కందుకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత

లింగసముద్రం: మండలంలోని వీఆర్‌కోట గ్రామంలో కామినేని మోహనరావు(44) గుండెపోటుతో శనివారం మృతి చెందడంతో ఈ సమాచారాన్ని సచివాలయ సిబ్బందికి తెలియజేశారు. మృతుని కుటుంబానికి వైఎస్సార్ బీమాలో భాగంగా మట్టి ఖర్చులకు రూ.10 వేలను అందజేశారు. మిగిలిన బీమా నగదు భార్య ఖాతాలో జమవుతుందని తెలిపారు. సర్పంచ్ సవలం కొండమ్మ, నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వర్లు, వంకాయలపాటి మాలకొండయ్య పాల్గొన్నారు.

చిన్నారులకు బహుమతులు ప్రదానం

గుడ్లూరు: మండలంలోని మోచర్లలో నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా బ్లెస్సింగ్ హ్యాండ్స్ మినిస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం చిన్నారులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ తలకాయల హేమలతా ప్రభాకర్ ఆటల పోటీల్లో గెలుపొందిన 50 మంది చిన్నారులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో బ్రహ్మయ్య, రాజేష్, ప్రభాకర్, వెంకటేష్, మున్నా పాల్గొన్నారు.



బహుమతులు అందుకుంటున్న చిన్నారులు

నూతనోత్సాహం..!



మంత్రి సురేష్‌ను గజమాలతో సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి



ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌ను గజమాలతో సన్మానిస్తున్న పామూరు మండల నేతలు



పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సామంతుల రవికుమార్‌రెడ్డి



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సామంతుల రవికుమార్‌రెడ్డి

● ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కనిగిరి రూరల్: నూతన సంవత్సర వేడుకలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నిక వైఎస్సార్ భవన్‌లో సోమవారం వేడుకలు వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గంగసాని హుస్సేన్ రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మీ, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు పువ్వాడి రాంబాబు, యాదాల వెంకటసాయి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, దరిశి రాము, మంచికంటి మధు, బారా షరీఫ్, ఎం బాలకృష్ణా, ఎలికా, మెడబలిమి గురవయ్య, డి.సుబ్బయ్య ఆధ్వర్యంలో పామూరు మండల నాయకులు భారీ గజమాలతో సన్మానించారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకుల రెడ్డి, పార్టీ యూత్ ఆధ్వర్యంలో, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూ ఇయర్ కేక్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా కట్ చేశారు. వైఎస్సార్ భవన్‌లో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేశారు. అదే విధంగా శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన కార్యకర్తలకు వేలాది మందికి భోజన వసతి కల్పించారు. ఎమ్మెల్యే బుర్రాకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్, తహసీల్దార్ లక్ష్మణరావు, ఆరు మండలాల తహసీల్దార్‌లు, డీఎస్పీ ఆర్ రామరాజు, సీఐలు శివరామకృష్ణారెడ్డి, కె.శ్రీనివాసరావు, ఎస్సైలు, వాసవీ సత్ర సముదాయాజాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, గాయం సావిత్రి, అత్యాల జఫన్య, గంగసాని లక్ష్మీ, మూడమంచు వెంకటేశ్వర్లు, బుజ్జీ, షఫ్రింగ్ చాంద్ బాషా, జెడ్పీటీసీలు మేకల శ్రీనివాసులు, లక్ష్మీ కాంతంరెడ్డి, చప్పిడి సుబ్బయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, తమ్మినేని సుజాత, వైస్ ఎంపీపీలు లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, ధనుంజయ్, వై భారతీ, టి.మేరి పుష్పా, గాయం బలరాంరెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డిని పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సీఎస్‌పురం(పామూరు): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, నాయకులు, అధికారుల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఉపాధ్యాయ సంఘాల నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. పార్టీ సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, భైరవకోన ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు రమణయ్య, సింగిల్‌విండో చైర్మన్ పెరుగు సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే బుర్రాను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ గాయం సావిత్రిని పలువురు నేతలు, అధికారులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ ఆర్ సీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గురుప్రసాదు, వైఎస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, కోదమల బెంజి, సచివాలయాలు, గృహ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్స్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఉదయాన్నే కనిగిరిలో ఉన్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులు చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేశారు. రాజకీయ నాయకులు తమ పార్టీ నేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గ్రామాల్లోని ప్రజలు ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో ఆరెకటిక రాష్ట్ర చైర్మన్ దాదా కుమారిలక్ష్మీ, ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి కె పద్మావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, నాయకులు వై నాగూర్ యాదవ్, టి.దేవసహాయం, గజ్జల నాగేశ్వరరెడ్డి, బొబ్బా వెంకటరెడ్డి, తిరుపతయ్య, కె వెంకట్రామయ్య, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి నూతన సంవత్సర వేడుకలను సోమవారం కనిగిరిలో ఘనంగా జరుపుకున్నారు. పార్టీ శ్రేణుల, శ్రేయోభిలాషులు, అభిమానులు, ఉద్యోగులతో కలిసి న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేశారు. వైఎం ప్రసాద్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వైఎం సరితారెడ్డి పలువురు పార్టీ నాయకులు, పలువురు ఉద్యోగులు కలిసి, పుష్పగుచ్ఛం అందచేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. పీడీసీసీబీ సీఈఓ ఇ కోటి రెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల సొసైటీ చైర్మన్లు, మేనేజర్లు, పీడీసీసీబీ సిబ్బంది, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, దద్దాల నారాయణ, ఓకేరెడ్డి, పార్టీ జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ జి.బొర్రారెడ్డి, వై మోహన్‌రెడ్డి, పలువురు నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

పామూరు: నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ నివాసంలో పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, వారి వారి నివాసాల్లో జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.సెంట్రింగ్‌చాంద్‌బాషా, సర్పంచ్ అల్లూరి రాగమ్మ, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్ పార్టీ కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. యూటీఎఫ్, ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘాల నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేష్‌కు శుభాకాంక్షలు

సింగరాయకొండ: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఒంగోలులో రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి మంత్రి సురేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌ను గజమాలతో ఘనంగా సత్కరించారు. సింగరాయకొండ మండల నుంచి వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డి, ఎంపీపీ కట్టా శోభారాణి, పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ గోళ్లమూడి అశోక్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము, జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీంబాషా, జిల్లా బీసీ సెల్ సెక్రటరీ షేక్ సుల్తాన్ బాషా, మసనం వెంకట్రావు, షేక్ పటేల్, షేక్ సలీంబాషా, చుక్కా కిరణ్‌కుమార్, గాలిబుజ్జి, సాయికోటి, ముళ్లపూడి సత్యన్నారాయణ, కొక్కిలిగడ్డ హనుమంతరావు, సుదర్శి వెంకట్రావు, చొప్పర వెంకన్న, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

➤ కొండపి మండలం నుంచి జెడ్పీటీసీ మారెడ్డి అరుణకుమారి, ఎంపీటీసీ బొల్లా సుబ్బారావు, సర్పంచులు భువనగిరి సత్యన్నారాయణ, ఆళ్ల శ్రీనివాసులరెడ్డి, వన్నూరు, స్వర్ణ నవీన్, మండల జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, బొక్కిసం ఉపేంద్ర, పి.శంకరరెడ్డి, జి.కోటేశ్వరరావు, వాకా పున్నారెడ్డి, వాకా మధుసూదనరెడ్డి, శేఖర్‌రెడ్డి, నరాల బ్రహ్మరెడ్డి, నూతలపాటి నాగార్జున, బొక్కిసం సుబ్బారావు, దివి శ్రీనివాసరావు, వసంత్, కోటరాజు, దివి పిచ్చయ్య చౌదరి, మారెడ్డి వెంకటాద్రి, కోటు, బ్రహ్మరెడ్డి, వేముల రమేష్, ఓబుల రెడ్డి, రవీంద్రరెడ్డి, ఉప సర్పంచ్ బండి వెంకటేశ్వర రెడ్డి, టి.రామయ్యచౌదరి, పుల్లారెడ్డి, రంగయ్య, ఇస్సాక్, దావీద్, వై.చిన వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

➤ మర్రిపూడి మండలం నుంచి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బీవీ భాస్కరరెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బోదా రమణారెడ్డి, ఇనకొల్లు మాదిరెడ్డి, ఇనకొల్లు సుబ్బారెడ్డి, సర్పంచ్ భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

➤ టంగుటూరు: మండలంలో అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒంగోలులోని మంత్రి ఆదిమూలపు సురేష్‌కు వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, వైఎస్సార్ టీఎఫ్ నాయకులు సూదనగుంట వెంకటస్వామి, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ మల్లవరపు జయరామిరెడ్డి, జయవరం సర్పంచి మల్లవరపు పేరమ్మ, వాకా బాలకృష్ణారెడ్డి, మేదరమిట్ల భరత్‌రెడ్డి, పేరూరి కమలాకర్, సీతారామయ్య తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

➤ జరుగుమల్లి: మంత్రి ఆదిమూలపు సురేష్‌కు జేసీఎస్ మండల కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, పచ్చవ సర్పంచి కొండాబత్తిన కృష్ణయ్య, మండల కన్వీనర్ బత్తినమనోహర్, కనపర్తి శేషారెడ్డి, చెన్నారెడ్డి మాలకొండయ్య, పాతూరి కోటేశ్వరరావు, తానికొండ మాల్యాద్రి, బొడ్డపాటి మాధవరావు, వెంకటస్వామి, పాలేటి రవి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

➤ పొన్నలూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి ఆదిమూలపు సురేష్‌ను, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డిని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, అన్ని గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కందుకూరు: నూతన సంవత్సర వేడుకలను సోమవారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా ఆదివారం అర్ధరాత్రి నుంచే యువకులు పట్టణంలో కేక్ కట్ చేయడంతో పాటు, బాణా సంచా పేల్చి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ 2024 ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. ఇక సోమవారం ఉదయం నుంచి ప్రజా ప్రతినిధులు, అధికారులు నివాసాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఆనవాయితీ ప్రకారం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఈ ఏడాది కూడా వేడుకలకు దూరంగా ఉన్నారు. దీంతో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఎవరికి వారు వేడుకలు నిర్వహించుకున్నారు. డీఎస్పీ రామచంద్రకు పలువురు పోలీస్ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. అదే సందర్భంలో పలువురు ఉన్నతాధికారులు వేడుకలకు కొంత దూరంగా ఉన్నారు.

లింగసముద్రం: మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువకులు అర్ధరాత్రి నుంచే వీధుల్లో సందడి చేశారు. ఎంపీపీ పెన్నా క్రిష్ణయ్యకు ఎంపీడీఓ శేషుబాబు, మండ పరిషత్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై ఎం.బాజీబాబు లింగసముద్రంలోని తిరుమణికొట్టి కోటయ్య మందిరం వద్ద కేక్‌ను కట్ చేశారు.

వలేటివారిపాలెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రఫీక్‌అహ్మద్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఎంపీపీ పానుగోటి మౌనిక, జెడ్పీటీసీ ఇంటూరి భారతిలకు పుష్పగుచ్ఛాలు అందజేశారు.

గుడ్లూరు: నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీడీఓ రాజశేఖరరావు, వైద్యాధికారి మారుతీరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ప్రసాదరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ పులి రమేష్ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కందుకూరు రూరల్: టీఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థులు కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయం కృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. మానసిక దివ్యాంగుల మధ్య నూతన సంవత్సర కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి , అధ్యాపకులు బీవీ.కాశీరత్నం తదితరులు పాల్గొన్నారు.



మంత్రిని సన్మానిస్తున్న డాకా పిచ్చిరెడ్డి



మంత్రిని సన్మానిస్తున్న డాకా పిచ్చిరెడ్డి



గొట్టిపాటి మురళి



మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి



సీఎస్‌పురంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, నాయకులు



మంత్రికి శుభాకాంక్షలు చెబుతున్న చింతపల్లి హరిబాబు



తాటికొండ రామచంద్రరావు



పొన్నలూరు మండల నాయకులు



ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ గాయం సావిత్రి, బలరామిరెడ్డి, నాయకులు



ఎమ్మెల్యే బుర్రాను సన్మానిస్తున్న వెలిగండ్ల నేతలు

మాట తప్పని నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి

సీఎస్‌పురం(పామూరు): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ రూ.3 వేలకు పెంచి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పని నాయకుడిగా నిలిచిపోయారని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ సీహెచ్ రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వం నూతనంగా మంజూరుచేసిన పింఛన్లు, పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. గతంలో పింఛన్ కావాలంటే కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదన్నారు. నేడు సచివాలయ సిబ్బంది, వలంటీర్ల ద్వారా అర్హతే ప్రామాణికంగా పార్టీ, కులం, మతాలకు అతీతంగా వృద్ధులకు, వికలాంగులకు, వ్యాధిగ్రస్తులకు, చర్మ, డప్పు కళాకారులకు, కిడ్నీవ్యాధిగ్రస్తులకు పింఛన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమన్నారు.



సీఎస్‌పురంలో నూతన పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, నేతలు

పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పెరుగు సుబ్బరామయ్య, మితికాల గురవయ్య, అద్దంకి రమణయ్య, బొట్లా చిరంజీవి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వీఆర్‌ఏ మృతి

జరుగుమల్లి: మండల పరిధిలోని దావగూడూరు గ్రామ వీఆర్‌ఏ కోలా ఆంజనేయులు(49) ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ గుంటూరులోని వైద్యశాలలో చేరారు. చికిత్స పొంది ఇంటికి వచ్చే సమయంలో మార్గ మధ్యంలో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని తహసీల్దార్ ఎస్.ఉషారాణి సందర్శించి నివాళులర్పించారు. మృతుని భార్య మాలతిని ఓదార్చి, మట్టి ఖర్చులకు రూ.15 వేలు అందజేశారు. మృతుడికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. అర్హతను బట్టి వారి కుమారునికి వీఆర్‌ఏ ఉద్యోగం ఇవ్వనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఏఎస్‌ఓ సుబ్రహమణ్యం, ఆర్‌ఐ ఎం.రమణయ్య, సర్వేయర్ ఎం.మాల్యాద్రి, గ్రామ వీఆర్‌ఓలు, గ్రామ వీఆర్‌ఏలు పాల్గొన్నారు.



మృతుని కుటుంబాన్ని ఓదార్చుతున్న తహసీల్దార్ ఉషారాణి

పేదలకు దుప్పట్లు పంపిణీ

సింగరాయకొండ: మండలంలోని పాతసింగరాయకొండ పంచాయతీ తాతయ్య గిరిజన కాలనీలో సోమవారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము దుప్పట్లు, తినుబండారాలు పంపిణీ చేశారు. రాము స్నేహితుడు కొక్కిలిగడ్డ హనుమంతరావు కుమార్తె శిరీష పుట్టినరోజు సందర్భంగా 50 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. చిన్నతనం నుంచే సేవా కార్యక్రమాలు చేస్తున్న శిరీషను గిరిజనులు అభినందించారు. చుక్కా కిరణ్‌కుమార్,సుదర్శి వెంకట్రావు, అల్లా, పి శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న శీలం రాము

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

జరుగుమల్లి: నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. సోమవారం వేకువజాము నుంచే భక్తులు దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. కామేపల్లిలో పోలేరమ్మ అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. నర్శింగోలులోని శనీశ్వరాలయం, కె.బిట్రగుంటలో గంగా సమేత భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. దావగూడూరులోని ప్రసన్న చెన్నకేశవస్వామి దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు.



కామేపల్లిలో ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ

నేడు నూతన పింఛన్ల పంపిణీ

కందుకూరు రూరల్: వైఎస్సార్ పింఛన్ కానుక నూతన పెన్షన్లు, పెంచిన రూ.3వేల పింఛన్లను మంగళవారం ఉదయం 10.30గంటలకు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ పి.విజయశేఖర్ తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో జరిగే కార్యక్రమానికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఫించన్‌దారులంతా పాల్గొనాలని ఆయన కోరారు.